

సభ సక్సెస్ 14 సీట్లను గెలుపుకే కాంగ్రెస్ లక్ష్యం

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన సభ సక్సెస్ కావడంతో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులకు జరుగుతున్న నష్టం ప్రభుత్వ వైఫల్యం పై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కు అండగా ఉంటూ పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లాకు చెందిన వ్యక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కావడంతో 14 సీట్లు గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత సిరాజ్ కాద్రి రాములు యాదవ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 2 మే 2023

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని బోడ జానంపేట గ్రామంలో ఈశ్వరమ్మ అనే దళిత మహిళ ఇంటికి గత నెల ఇంటికి తాళం వేసి ఎమ్మాజీపూర్ గ్రామానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న రెండు తులాల బంగారం వెండి ఆభరణాలు దాదాపు లక్ష యాభై వేల విలువచేసే వస్తువులను దొంగిలించారని పోలీసులకు ఈశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. సోమవారం బాలానగర్ ఎస్సై జయప్రద జడ్చర్ల సిఐ జంబులప్ప సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జయప్రద తెలిపారు.

ఊరురా కార్మికుల పండుగ

పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ కార్మిక లోకం నినదించిన రోజు. మే స్ఫూర్తితో అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఊరు వాడ నినదించారు . ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మేడే సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాలలో పలువురు నాయకులు మేడే ప్రాముఖ్యతను వివరించారు.

- బిగిసిన పిడికిలి ఎగిసిన ఎర్రజెండా
- పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప
- ఊరు వాడ నగరాలలో రెపరెపలాడిన ఎర్రజెండా
- మే డే స్ఫూర్తితో అరాచక పాలనకు చరమగీతం పాడుదాం



నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. దీనినే 'మే డే అని అంటారు. అమెరికాలో 'లాయల్టీ డే' గా చెబుతారు. పలు దేశాల్లో మే డేని సెలవు దినంగా ప్రకటించారు. అయితే ఈ కార్మిక దినోత్సవం ఏ ఒక్క ప్రాంతానికో, దేశానికో, సంఘటనకో పరిమితం కాలేదు. శ్రమదోపిడిని నిరసిస్తూ ప్రపంచవ్యాప్త కార్మికుల్లో స్ఫూర్తిని రగిలించిన తొలి అడుగే 'మే డే'.

అలా మొదలయ్యింది..

19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా అమెరికా, ఐరోపాలలో లెక్కకుమించి భారీ పరిశ్రమలను ఏర్పాట య్యాయి. అయితే ఈ పరిశ్రమలలో గాలి, వెలుతురు ఉండేదికారు. అలాగే కనీస సౌకర్యాలు కూడా లేకుండా రోజుకు 16 నుంచి18 గంటలుపాటు కార్మికులతో గొడ్డు చాకిరీ చేయించేవారు. ఇటువంటి యాజమాన్యపు తీరును నిరసిస్తూ 1886లో చికాగో లోని హే మార్కెట్‌లో చోటుచేసుకున్న కార్మికుల నిరసన ప్రదర్శనే ఈ 'మే డే' పుట్టుకకు నాందీ బీజం వేసింది.

ఉద్యమం సాగిందిలా..

1884లో రోజుకి 8 గంటల పనివేళలు మాత్రమే ఉండాలని కార్మికులు తొలిసారిగా ఆందోళన ప్రారంభించారు. రెండేళ్లలో అంటే 1886 నాటికి ఈ నిరసన తారాస్థాయికి చేరుకుంది. కార్మికులంతా సమ్మె బాటపట్టారు. 1886 మే 1న 40 వేల మంది కార్మికులు సమ్మె మొదలు పెట్టారు. మే 3 నాటికి ఆందోళనకు దిగిన కార్మికుల సంఖ్య లక్షకు చేరుకుంది. సమ్మె ఉధృతం కావడంతో యాజమాన్యాలు పోలీసుల సాయం తీసుకుని, వారిని కార్మికులపైకి ఉసిగొల్పాయి. ఈ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కార్మికులు మరణించారు. ఫలితంగా అగస్ట్ స్పైస్, పార్సన్స్, ఫ్లోరిన్ మోస్ట్ లూయిస్ లింగ్ అనే కార్మిక నేతల ఆధ్వర్యంలో ఒక పారిశ్రామిక సంస్థ ముందు భారీ ప్రదర్శన జరిగింది. శాంతియుతంగా జరుగుతున్న ఈ ప్రదర్శనపై మే 4న తిరిగి పోలీసులు కాల్పులు జరపడంతో 8 మంది మరణించారు. 40 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో మరో ఏడుగురు చికిత్స పొందుతూ చనిపోయారు. అయితే ఈ కాల్పులకు కార్మిక నేతలే కారణమని వారిని అరెస్ట్ చేశారు. 1887లో వీరికి ఉరిశిక్ష అమలు చేశాయి. దీనిని వ్యతిరేకిస్తూ మరో కార్మిక నాయకుడు లూయిస్ లింగ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఉదంతాన్ని 'హే మార్కెట్ దారుణ హత్యాకాండ' గా చరిత్రకారులు వర్ణిస్తారు.

చికాగోలో జరిగిన ఆందోళనకు ముందుగానే మనదేశంలోని కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్ లో 1862లో సమ్మె చేపట్టారు. 1923లో భారత్‌లో తొలిసారిగా 'మే డే' నిర్వహించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో కార్మికవర్గాల్లో మరింత చైతన్యం వచ్చింది. అనంతరం ప్రతీయేటా 'మే డే'ను నిర్వహిస్తున్నారు. కాగా రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1ని సెలవు దినంగా తీర్మానించారు. అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. పలు దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజు నుంచే అమల్లోకి వచ్చాయి.

బీటీ రోడ్డుకు పంచాయతీ మట్టి తరలింపు



నవతెలంగాణ -బాలానగర్

బీటీ రోడ్డు మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ పరిధిలో నుంచి బీటీ రోడ్డు పనుల కోసం యతెచ్చాగా మట్టిని తరలిస్తున్నారు. సోమవారం బాలానగర్. పెద్ద రేవల్లివెళ్లే బీటీ రోడ్డు నుండి ఒక కిలోమీటర్ వరకు రోడ్డు విరుపక్కల మట్టి పోయడానికి హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలం నుండి మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్ 6 కిలోమీటర్ల దూరం వరకు వీటి రోడ్డు టెండర్ వేసి వదిలివేయడంతో మళ్లీ ఒక కిలోమీటర్ నారా వరకు బిటి రోడ్డు మంజూరు కావడంతో మట్టి పోయడానికి కాంట్రాక్టర్ పంచాయతీ భూములను ప్రభుత్వ భూముల నుండి మట్టిని రోడ్డుపై వాడుకోవడం ఏమిటని స్థానికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ మట్టిని కొనుగోలు చేసి నీటితో తడిపి బీటి రోడ్ పనులువేసుకోవాలే కానీ ప్రభుత్వ స్థలం నుండి మట్టి తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.పబ్లిక్ రోడ్డు కోసం పంచాయతీ ప్రభుత్వ భూమి నుండి మట్టిని ఇచ్చినట్లు సర్పంచ్ భర్త బాలయ్య అన్నారు. ప్రభుత్వ భూమి లెవెల్ కోసం మట్టిని తీస్తున్నట్లు తెలిపారు.

మే 1 నుండి 31 వరకు సంతకాల సేకరణ



నవతెలంగాణ - హన్వాడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి పథకం ప్రభుత్వాలు నీరుగారుస్తున్న తీరును వ్యతిరేకిస్తూ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బౌద్ధ ఆరామ నిర్మాణ కమిటీ మండల అధ్యక్షుడు ప్రతేపురం బాలకృష్ణయ్య డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా మే 1 నుండి 31 వరకు వివిధ రూపాల్లో క్యాంపెనులు సదస్సులు సంతకాల సేకరణ జరుగుతుందని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా బాలకృష్ణయ్య మాట్లాడుతూ కూలీల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 20 ఏళ్లుగా పోరాడి సాధించుకున్నామన్నారు. ప్రభుత్వాలు ఈ పథకాన్ని నీరు కరుస్తూ పని కల్పించకుండా ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని అన్నారు ఉపాధి హామీ పథకంపై లక్ష సంతకాలు చైతన్య సదస్సులు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు లక్ష సంతకాలతో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు బాల గౌడ్ వెంకటమ్మ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటయ్య మహిళా రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరమ్మ తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న స్వాతి నాయకులు జంబులయ్య, వెంకటయ్య, బాలకృష్ణయ్య హన్వాడ గండీడ్ ,నవాబ్ పేట మండలాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరుకున్న జూనియర్ పంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ- బాలానగర్

పంచాయతీ కార్మికులు గత నాలుగు రోజుల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సోమవారం మండల సర్పంచులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని పంచాయతీ కార్మికుల కార్మికుల సంఘం అధ్యక్షుడు బోస్ తెలిపారు..పెద్ద ఈ పల్లి ఇప్పనూరు శంకర్. మాసారం సర్పంచ్ రమేష్. ఉడిత్యాల సర్పంచ్ మల్లేష్ యాదవ్. గౌతపూర్ సర్పంచ్ రమేష్. గుండేటి సర్పంచ్ నరసింహ రెడ్డి. గోవింద నాయక్. పలువురు పంచాయతీ కార్మికులకు తమ సంఘీభావం తెలిపారు.

హన్వాడ : మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది వారు చేపడుతున్న సమ్మెకు సిఐటియు ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న కోరికలు న్యాయమైనవని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పంచాయతీ కార్యదర్శులు ప్రొఫెషన్ పీరియడ్ పూర్తయిన సందర్భంగా వారికి పంచాయతీ కార్యదర్శులతో సమానంగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు


బాలానగర్‌లో..

మహబూబ్ నగర్ : నవాబ్ పేట్ మండల కేంద్రము లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె 4 వ రోజు కి చేరింది.ఈ సమ్మె శిబిరాన్ని మండల సర్పంచ్ లు పాల్గొని వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. సోమవారం జరిగిన సమ్మె శిబిరంలో వారు మాట్లాడుతూ మా పంచాయతీ కార్యదర్శులు వెంటనే పనుల్లో ఉండాలని ఆ దిశగా మా ప్రయత్నాలు చేస్తామని,మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి వెళ్లేలా ప్రయత్నం చేస్తాం అని,ప్రభుత్వం ఒత్తిడి పెంచుతామన్నారు. కార్యక్రమంలో ,మండల అధ్యక్షులు సత్యం ,ఇంఛార్జి పంచాయతీ కార్యదర్శులు,నవాబ్ పేట సర్పంచ్ గోపాల్, కొల్లూరు సర్పంచ్ సౌజన్య రఘు గుప్త ,కరూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి ,జంగమయి పల్లి సర్పంచ్ వెంకటేష్ గారు,హాజీలపుర్ సర్పంచ్, కిష్టం పల్లి, రుద్రారం,సిద్దోటం, తీగాలపల్లి,చిన్న మేఘ్యా తండా,కిషన్ గూడ,కొండాపూర్,పల్లె గడ్డ, పుర్సం పల్లి,తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర పంచాయతీ కార్యదర్శుల సమ్మె నాలుగవ రోజుకు చేరింది.రెగ్యులరైజ్ చేసేంతవరకు సమ్మె విరమించబోమని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకర్ నాయక్, మండల కేంద్రంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ ను జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల్ల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వనికి తెలుపుతామని ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బి .ఆర్. ఎస్ జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక దీక్షకు వారు మద్దతు తెలిపారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

మహబూబ్ నగర్ : కార్మిక చట్టాలను మారుస్తూ హక్కులను అరెస్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. కురుమూర్తి ఆరోపించారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా భూతుపూర్ మండల కేంద్రంలో అంగన్ వాడి సంఘం జిల్లా అధ్యక్షు రాలు పుష్పలత మేడే ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక నాయకులు మురళీధర్ గౌడ్ గారు భుత్ పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజు గౌడ్, మాజీ ఎంపిపి నారాయణ గౌడ్ గారు మాట్లాడుతూ 1886 అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్ లో 8 గంటల పనిదినం అమలు కోసం, వెట్టిచాకిరి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటమే మేడే అన్నారు.137 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటం ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు, చట్టాలు దక్కాయి అన్నారు.29 కార్మిక చట్టాలను చేసి 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి ద్రోహం చేస్తుందన్నారు. సభలో సీనియర్ సీఐటీయూ జిల్లా నాయకులు ఆర్.రాంరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు వి.పద్మ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం కార్యదర్శి జిల్లా ఎం వెంకటేష్ గౌడ్ భూత్పూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మైబు జి నారాయణ,హమాలి సంఘం నాయకులు శ్రీశైలం, శ్యామ్ అంగన్వాడి మండలాధ్యక్షుడు అంగన్వాడి మండల నాయకురాలు గౌసియా బేగం, సునీత నాగమణి నరసమ్మ సువర్ణ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, మాసమ్మ ,భారతమ్మ ,నాగమణి, బాల్ నరసింహ, లింగ గళ్ళ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా సీఐటీయూ , భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని,జూలపల్లి,గాదిర్యాల్ ఆయా గ్రామాలలో భవన నిర్మాణ కార్మికుల కార్మిక సంఘాలు దినోత్సవ సందర్భంగా జెండాఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు నాగయ్య,మాజీ సర్పంచ్ రాజేశ్వర్,సలీం,రాజు,శివ,భవన నిర్మాణ కార్మికులు అంజిలయ్య, చెన్నయ్య, అంజిలయ్య, కృష్ణయ్య అనంతయ్య చిన్నయ్య, ఆనందం, వెంకటయ్య, గోపాల్, సత్తయ్య, పాల్గొన్నారు.

హన్వాడ : కార్మికుల పనిగంటలు కోసం రక్తం చిందించి పోరాడినరోజే మే డే అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సిఐటియు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడేను నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాములు మండల నాయకులు రాములు, రమణయ్య బాలయ్య, వెంకటయ్య, శేఖర్, హమాలీ సంఘం మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా స్థానిక రైల్వే స్టేషన్ ఎదుట యూనియన్ జెండాను రాములుయాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ ప్రతినిధులు చౌరస్తా నుంచి డీఈఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, యూనియన్ నాయకులు ఎండి.బాబుమియా, ఆసిఫ్, శేఖర్, ఖాదర్ ఖాన్, నాగేష్, లక్ష్మిశెట్టి, శ్రీనివాసులు, ఫజల్, రాజు, వెంకటేశ్, నర్సింలు, రమేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడాలి వద్ద కార్మిక జెండాను మహబూబ్‌నగర్ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ కార్మిక జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు పలు పరిశ్రమలలో అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. భీమ్లా నాయక్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


హన్వాడలో..



మిడ్జిల్ : కార్మికుల హక్కుల కోసమే మేడే ఏర్పడిందని 18 గంటల నుండి 8 గంటల పని దినాలు రావడం కార్మికుల సాధించిన మేడే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ మమ్మద్ గౌస్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు మైమునా, అంగన్వాడి టీచర్లు, లీలావతి, తార, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు యాదయ్య, హమాలీ యూనియన్ నాయకులు బంగారు, వివో ఏ యూనియన్ నాయకులు వెంకటయ్య, మరియు టిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు డానియల్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ టౌన్ హాల్ దగ్గర మున్సిపల్ కార్మికుల జెండా ఆవిష్కరణ మున్సిపల్ సీనియర్ కార్మిక నాయకురాలు వెంకటమ్మ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ టవర్ నుండి వివిధ రంగాల కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. బజారు హమాలీ, సిడబ్ల్యూసి హమాలీలు ప్లంబర్సు, పెయింటర్సు, టైల్స్ కార్మికులు మున్సిపల్ టవల్ నుంచి భారీ బైక్ ర్యాలీలో కర్రదిప్పుడు డాన్సులు ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. క్లాక్ టవర్ పాత బస్టాండు, ఎర్ర సత్యం చౌరస్తా,రైల్వే స్టేషన్,రాజేంద్రనగర్, పద్మావతి కాలనీ, మీదుగా వన్ టౌన్, పాలమూరు యూనివర్సిటీ, గణేష్ నగర్,రామ్ మందిర్ చౌరస్తా,టౌన్ హాల్ దగ్గర చేరుకొని సభ నిర్వహించారు. .సభ అధ్యక్షులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సభ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, మరియు సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఏ హే మార్కెట్లో 8 గంటల పనిదినం అమలు కోసం, వెట్టి చాకిరి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటమే అన్నారు ఆ పోరాటాన్ని ఆనాటి పాలకవర్గాలకు,యజమానులకు తొత్తులుగా మారి పోలీసులు కాల్పులు జరపడంతో ఆరుగురు కార్మిక నాయకులు అమరలెయ్యారన్నారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికులను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు రాజ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నర్సింలు,బాలరాజు, శేఖరు, బజార్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, సిడబ్ల్యూసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య కేశవులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారి పక్కన కార్మిక అధ్యక్షులు గుడిసెల యాదయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి. జి బాలయ్య,సాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్ పాల్గొని ప్రసంగించారు.

రాజాపూర్ : ముఖ్య కూడలిలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం.. బీసీ సెల్ మండల అధ్యక్షులు జెనిగల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల అధ్యక్షులు, ముడా డైరెక్టర్ మేకల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి మైపాల్, మండల కోఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్, లంబాడి హక్కుల జిల్లా జాయింట్ సెక్రెటరీ హాతిరాం నాయక్ , పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు విజయ్, కెసిఆర్ సేవాదళం మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, ముదిరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, నరేష్ నాయక్, హోటల్,టిఫిన్ సెంటర్, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ సాహితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన 'మేడే జనకవనం' కార్మిక కర్షక వర్గాల్లో చైతన్యాన్ని నింపింది. ఉమ్మడి జిల్లాలకు చెందిన సుమారు 40 మంది కవులు తమ కవితలను వినిపించి, కార్మిక, కర్షకులకు తమ సంఘీభావాన్ని చాటారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, కార్పొరేట్ శక్తుల దోపిడీకి కార్మికులు బలవుతున్న తీరును సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ తమ మేడే సందేశంలో వివరించారు. సమాజ నిర్మాణంలో కీలకపాత్ర వేస్తున్న కార్మిక కర్షకులకు మేధోవర్గం చేయూత నందించాలని ఎస్. డబ్ల్యూ. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అన్నారు. ప్రముఖ కవి వైద్యం భాస్కర్ రూపొందించిన మేడే ఆడియో సీడీని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ. రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి నందిగామ కిషోర్ అధ్యక్షత వహించగా, జన కవనాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కవి బోల యాదయ్య నిర్వహించారు. తెలంగాణ సా హితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, జిల్లా అధ్యక్షులు ఖాజామైనుద్దీన్, కార్మిక నాయకులు, ప్రముఖ కవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజపూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ , సిఐటియు నాయకులు భీమ్లా నాయక్, శ్రీకర్, హమీద్ ,చెన్నయ్య, వెంకటయ్య, మణెమ్మ, బాలకృష్ణమ్మ, రాములమ్మ ,నీలమ్మ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ప్రభుత్వ వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడను పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్మికులు ఎర్ర ఎర్ర దుస్తులు ధరించి ఆట పాటల కోలాటాలతో భారీ కార్మిక ప్రదర్శన చేశారు. అనంతరం ఏఐటియూసి పతాకాన్ని ఆవిష్కరించి తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కార్మిక వర్గ పోరాట చికాకు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి ,తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్, నాయకులు భాస్కర్ బి.చెన్నయ్య, జె.నరసింహ, మొగులయ్య, రంగన్న దేవానంద్, బాలకోటి, యాదయ్య,శ్రీను,మన్యం భీమయ్య, కోటేశ్వర్ రెడ్డి, యాదగిరి,నరేష్,కృష్ణ, గోపాల్ నాయక్, పద్మ,నాగలక్ష్మి, సత్యమ్మ, నాగమ్మ,కవిత, ఇందిరా, చంద్రకళ,సువర్ణ, లక్ష్మమ్మ,శైలజ, కవిత, జమున,లక్ష్మి,భాగ్యమ్మ, పద్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక లేబర్ కోడ్ లను వెనటనే రద్దు చేయాలని తెలంగాణ ఓకేమున్సిపాల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ అన్నారు. సోమవారం 137వ మే డే సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో బాదేపల్లి కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. కావేరమ్మ పేట మున్సిపల్ కార్యాలయంముందు అంజమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి, ఉపాధ్యక్షులు, విజయ్ కుమార్,కృష్ణ, జంగయ్య, దేవమ్మ, వాటర్ సప్లై ఫిట్టర్ జి యాదయ్య, శాండిషన్ జవాన్లు బాలవెంకట్, శ్రీనివాసులు, ఎలక్ట్రిషన్ కరీం, కార్మికులు నాయకులు, విద్యాసాగర్ అరుణ్ కుమార్,, బీమమ్మ, సత్యమ్మ నరసమ్మ, రసూల్ బి, భారతి, లక్ష్మమ్మ,, వెంకటమ్మ, దాదాపు 80 మంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కృష్ణ : మే డే 2023 వారోత్సవాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ అంజనేయులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో 138వ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ బాలరాజ్ తదితర కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కృష్ణ : కార్మికులకు కనీస వేతనాల పెంపుదలపై సామాజిక భద్రతకు పని గంటలు తగ్గింపుకై పోరాడుదామని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ భుటో పేర్కొన్నారు. 138వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణా మండలంలోని గూడేబల్లూరు గ్రామ టై రోడ్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, రైతు సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు.



ప్రజలకు ధన్యవాదాలు

నవతెలంగాణ మిడ్జిల్



పాలమూరు జిల్లాలో నిరుద్యోగ సభను జయప్రదం చేసినందుకు మిడ్జిలు మండల నిరుద్యోగులకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ఉమ్మడి మండల్ జెసి కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ మిడ్జిలు మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.టీఎస్పీఎస్ పేపర్ లిక్ చేయడంతో ఎంతోమంది నిరుద్యోగులు లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకొని టీఎస్పీఎస్ పేపరు లీక్ కావడంతో ఎంతోమంది నిరుద్యోగులు ఆందోళన గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అందజేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం టిఎస్పిఎస్ పేపర్ లీక్ చేసిన వ్యక్తిపై కఠినమైన చర్య తీసు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

క్రీడలు ఆరోగ్యానికి ఒక వ్యాయామం

నవతెలంగాణ- ధన్వాడ

క్రీడలు ఆరోగ్యానికి ఒక వ్యాయామని ధన్వాడ బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ధన్వాడ మండలం మండలం యంమునోనిపల్లి గ్రామ క్రీడాకారులకు వివిధ రకాల వస్తుల సామాగ్రిని ధన్వాడ బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఎక్కువగా క్రీడలు ఆడటం వల్ల మన శరీరంలో ఎంతో ఉత్తేజంతో చురుకు దనంతో ఉండడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకాలను వెలుగు తీయడానికి నా వంతు ప్రోత్సాహం అందించడానికి సంసిద్ధంగా ఉంటానని అన్నారు.


మహమ్మదాబాద్‌లో..




బాలానగర్‌లో..



సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



వనపర్తి : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఐ డీ ఓ సీ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 30 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జెడ్పీసీఈఓ శ్రావణ్ కుమార్,ఆర్డీఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు పోషన్న , మండ్ల రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, నాగేందర్ రెడ్డి, మోషిన్ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను .. సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వీ. రజిని



వనపర్తి : కార్మిక చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వీ రజిని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై ఉద్యోగులు కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడితూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు వివిధ పథకాలను ప్రవేశపెట్టాయని వాటిని అమలు చేస్తే కార్మికులకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. కార్మిక చట్టాలపై కార్మికులు, ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పలు వర్గాల ప్రజల కోసం డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయస్థానాలలో ఉచిత న్యాయ సేవలను పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా శాఖ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ కార్మికులంతా కార్మిక శాఖ ఆధ్వర్యంలో పనిచేసే అధికారులకు 110 రూపాయలు చెల్లించి కార్మికుడిగా గుర్తింపు కార్డు పొందితే అనేక సంక్షేమ పథకాలన్నీ వర్తిస్తాయని గుర్తుచేశారు. కార్మికుల కుటుంబాల్లో ప్రసవాలు వివాహాలు, ప్రమాదాలు వంటివి చోటు చేసుకుంటే ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.పురపాలక సంఘం అధ్యక్ష ఉపా ధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, న్యాయవాదులు డీ.కృష్ణయ్య, ఉత్తరయ్య, తిరుపతయ్య, ఆంజ నేయులు, రియాజ్ అహ్మద్, పురపాలక సంఘం కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



కొత్తకోట : వీవోఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కనీస వేతనం రూ.26వేలు, రూ. 10లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడే పురస్కరించుకొని కొత్త కోట ,మదనాపురం లో సమ్మె శిబిరం దగ్గర సీఐటీయూ జెండా ను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్,ఉమ్మడి మండలాల అధ్యక్షులు నరసింహులు, అలివేలు, స్వప్న, శ్రీలత, రాజేశ్వరి, విమల, శ్రీమణి, నందిని, అరుణ, శారద, జయమ్మ పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజు



వనపర్తి : ఐకేపీవీవో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాజు డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె సోమవారానికి 15వ రోజుకు చేరుకుంది. వనపర్తి మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర వనపర్తి మండలం ఐకేపీ వీవోఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు రాజు మద్దతు తెలిపి మాట్లాడారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ,గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం చేస్తున్న నిరవదిక సమ్మె విజయంతానికి వీవోఏలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీ.ఓ.ఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) మండల కమిటీ కార్యదర్శి కవిత, మండలం నాయ కులు దేవెందర్,అమృత రాజు,లలిత,బాలీశిరమ, శివలీల, రాధ, సా లమ్మ, దేవమ్మా శివ, అల్లెన్న కర్ణాకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండు దరఖాస్తులు

ఆత్మకూరు : పట్టణంలోని మండల తాహసీల్దార్ కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు తాహసీల్దార్ సింధుజ పేర్కొన్నారు. 1) పిన్నించర్ల గ్రామానికి సంబంధించిన భూ సమస్యలపై సర్వే,2) మేడపల్లి గ్రామానికి సంబంధించిన గ్రామకంఠంపై దరఖాస్తులు వచ్చినటు పేర్కొన్నారు.

నాలుగో రోజుకు చేరిన సమ్మె



ఉండవెల్లి : మానవపాడు ఉండవెల్లి గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లతో నాల్గవ రోజు సమ్మె చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిరవధిక సమ్మెలో భాగంగా మండల రెవెన్యూ అధికారులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేందర్ రెడ్డి భాష కవిత రక్షణ బేగం తదితరులు ఉన్నారు.

ఎనిమిది గంటల పనికి.. విజయ సోపానమే మే డే

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి

నవతెలంగాణ - వనపర్తి

వెట్టి చాకిరికి విముక్తిని కల్పిస్తూ ఎనిమిది గంటల పని విధానానికి విజయ సోపానమే మే డే ఉత్సవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. జయలక్ష్మి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే వనపర్తి పట్టణంలో సీఐటీయూ –సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు దళితవాడ కరెమ్మ గుడి కేంద్రంలో ప్రారంభమైన మేడే కార్యక్రమం ఇందిరా కాలనీ ,పాత బజారు, గాంధీ చౌక్, కమాన్ చౌరస్తా, కొత్తకోట రోడ్డు గ్యాస్ గోదాం దగ్గర, వీ కేర్ ఆస్పత్రి ,ఆర్టీసీ డిపో ,రాజీవ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ లో సీఐటీయూ - సీపీఎం జెండాలను ఎగురవేశారు. అంబేద్కర్ చౌక్ లో మేడే స్తూపం దగ్గర మేడే అమరవీరుల చిత్రపటాల నుంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో బహిరంగ సభ జీ మదన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. 1886లో 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారని అన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాలుగా ఎగురవేశారన్నారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మే డే నిర్వహించుకుంటున్నారని తెలిపారు .1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని 1823 నుంచి నేటి వరకు 100 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురి అవుతుందని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని అవి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు పోరాడే హక్కు భేరసారాలు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో సమస్యల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతామని పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వాలని, ఐకేపీ వీవో ఏలు చేస్తున్న న్యాయమైన సమ్మెను సమస్యలు పరిష్కరించాలన్నారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా బీజేపీని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి డీ. కురుమయ్య, నాయకులు గట్టయ్య, బీసన్న, రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , జిల్లా నాయకులు ఎస్. రాములు, ఏ.కృష్ణ, క్రాంతి, మద్దిలేటి, బి. కవిత, నారాయణమ్మ ,మన్యం, జి బాలస్వామి ,రామచంద్రయ్య, వెంకటమ్మదేవేందర్, భరత్, రాణి, యాదగిరి, చంద్రయ్య ,మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీలు ,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు ,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ విధానంపై.. తిరుగుబాటే మే డే

పెట్టుబడి దాని విధానంపై మొట్టమొదటిసారిగా జరిగిన తిరుగుబాటే మేడే ఉత్సవాలకు నాంది పలికాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పార్టీ కార్యాలయం పైన సీపీఎం జెండాను జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ఎగురవేసి మాట్లాడారు. పెట్టుబడిదారీ విధానంపై జరిగిన మొదటి తిరుగుబాటు మేడే. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మేడే నిరసనలు, కార్మిక వర్గ ఉద్యమాలు వర్గ పోరాట సిద్ధాంతాన్ని పదును పెట్టాయన్నారు. పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని మేడే ఏకతాటి పైకి తీసుకొచ్చిందన్నారు. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండు" అన్న సమర నినాదాన్ని ఆచరణలో నిజం చేయడంలో మహత్తర శక్తిని ప్రదర్శించిందని పేర్కొన్నారు. కార్మికుల పోరాటం ఫలితంగానే 8 గంటల పని దినాలను సాధించుకున్నామని,కార్మిక పోరాటంలో అమరులైన కార్మిక అమరవీరులను స్మరించుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో సాధించుకున్న పథకాలకు తూట్లు పొడిచే విధంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్డులుగా మారుస్తూ కార్మికులకు భవిష్యత్ లేకుండా కేంద్రప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. సాధించుకున్న ఎనిమిది గంటల పని మార్పు చేయడం కోసం కార్పొరేట్లతో కుమ్మక్కై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కి తూట్లు పొడిచే విధంగా బీజేపీ ప్రభుత్వం వివరిస్తుందన్నారు. రాబోయే కాలంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, కార్మికుల సంక్షేమం కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం దేశంలో నిరుద్యోగం కోసం ఉద్యమాలు పోరాటాలు చేయనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, చుక్కపెంటయ్య, వినయ్,ఉమ,సువర్ణ, బీసాన్న, రాజశేఖర్, బాబు, సాయిలిల, రాము పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ..

టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జెండాను సీనియర్ నాయకులు ఆర్.రామన్ గౌడు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్ ,డి.కృష్ణయ్య మాట్లాడారు. కార్మికుల నిర్వహించిన పోరాటంలో అశువులు బాసిన కార్మికులకు నివాళులర్పించారు. కార్మికులు కర్షకులు ఉద్యోగుల పండుగ మేడే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హమీద్,బి .వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ ,సూరయ్య, ఏ వెంకటేష్, ఎస్ ,వెంకటయ్య ,నిరంజన్ గౌడ్,డి. రాము,జి.మధు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల్లో..

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో మే డే ఉత్సవాలను నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ఆధ్వర్యంలో చెన్నారం, రేవల్లి వరి కొనుగోలు కేంద్రాలను నాయకులు సందర్శించారు. మే డే సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతు సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్ రైతులు వెంకట్ రెడ్డి, మల్లయ్య, బక్కయ్య, శేషయ్య, శివరాజు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖరా చారి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం : సీఐటీయూ

పెబ్బేరు : కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు అన్నారు. 137 వ కార్మికుల దినోత్సవాన్ని పెబ్బేరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటున్న సందర్భంలో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, 36 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లూ గా తీసుకొచ్చి కార్మికుల యొక్క ప్రాథమిక హక్కులను హరించి వేస్తుందన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో కార్మికులంతా ఏకతాటి పైకొచ్చి హక్కులను కాపాడుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేడే కార్యక్రమాలలు గుమ్మడం, రంగాపురం, కంచిరావుపల్లి, అయ్యవారిపల్లి, తిప్పాయపల్లి, పెబ్బేరు మండల కేంద్రంలో హమాలీ యూనియన్ మున్సిపల్ యూనియన్ ఐకేపీ యూనియన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మాజీ ఎంపీటీసీ జీ. బాలయ్య , సీపీఎం కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా, సీఐటీయూ మండల కన్వీనర్ శాంతమూర్తి, హమాలీ యూనియన్ నాయకులు బీసన్న , గంగాధర్, ఐకేపీ యూ నియన్ నాయకులు శీను, రాఘవేందర్ , సీఐటీయూ నాయకులు రాజు, రంజిత్ , ఆయుబ్ , భగవంతు , గంగన్న , బాల కుర్మి, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మే డే..

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాల్ దిన్నె , గోవర్ధనగిరి ,సంగినేనిపల్లి, బొల్లారం, కల్వరాల తదితర గ్రామాలలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను కార్మికులు, కార్యకర్తలు. కర్షకులు ఘనంగా నిర్వహించారు వీపనగండ్లలో సీపీఎం జెండాను గ్రామ కన్వీన సీహెచ్ వెంకటయ్య, గోవర్ధనగిరిలో ఎండీ ,మహబూబ్బాషా బొల్లారంలో బాల గౌడ్ వీపనగండ్లలో సీఐటీయూ జెండాను భగత్ సింగ్ హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు రాముడు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వీపనగండ్లలో సీపీఎం మండల కార్యదర్శి బాల్రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, శాఖా కార్యదర్శులు ఆశన్న , వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు బాలస్వామి, పార్టీ నాయకులు రాముడు , రామన్ గౌడ్ ,వెంకన్న గౌడ్, వెంకటేష్ , నగేష్, రామకృష్ణ , నవీన్ , అత్తయ్య , నరసింహ , గోపాల్దిన్నె గ్రామ నాయకులు శేఖర్రెడ్డి, నిరంజన్, హమాలీ సంఘం సభ్యులు మీసాల శీను , ఈశ్వరన్న , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమర్ చింత ఉమ్మడి మండలాలు , కొంకనోని పల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ అండ్ రమేష్ , వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు బీడీ సంఘం నాయకులు ఏపీ చెన్నా , రైతు సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అమరచింత మండలం, కొంకన్ వాని పల్లి లో ఉప సర్పంచ్ వెంకటేష్, కూతుభ్, అంజి, కృష్ణయ్య తదితరులు జెండాను ఆవిష్కరించారు.

కొత్తకోట : కొత్తకోట పట్టణంతో పాటు మండలంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొత్తకోట మండలంలోని రానిపేట్, బుత్కూర్, మిరాసిపల్లి, పాముపురం, రామకృష్ణాపురం, కానాయపల్లి, నిర్వేన్, పాలెం, కనిమెట్ట, దంతనూర్, కొన్నూర్, గోవిందహళ్లి, చర్లపల్లి గ్రామాలలో సీఐటీయూ తాపీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్క రించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తకోట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, నాయకులు బోయాజ్, పల్లెపాగు ప్రశాంత్, తిరుపతి, గొల్లబాబు, గణేష్, హన్మంత్ యాదవ్,మండల అధ్యక్ష కార్యదర్శులు బొజ్జన్న, కరీం, కార్మికులు బాలయ్య, తిరుపతయ్య, బాలరాజు, హనుమంతు,రాములు,బాలయ్య, కమల్, శాలి, చిన్నమ్మ, సుజాత, అశోక్ పాల్గొన్నారు.



ఆత్మకూరు,అమరచింతలో..



వనపర్తిలో..



పెబ్బేరులో..



వనపర్తిలో..



వీపనగండ్లలో..



కొత్తకోటలో..



వనపర్తిలో..

వనపర్తిలో..



వనపర్తిలో



వనపర్తిలో..

రైతుల కష్టాలు,బాధలు పట్టని ప్రభుత్వం

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి



పెబ్బేరు : రైతుల కష్టాలు బాధలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తడిసిన ధాన్యం కొనేందుకు కొర్రీలు పెడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు కోసి కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డులో ఆరబోసి 15 రోజులు అయిన ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొన్ని చోట్ల ప్రారంభం చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఆకాల వర్షాలకు వడగండ్లు వానతో తడిసి ధాన్యం మొలకలు వస్తున్నాయన్నారు.మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తేమగా ఉండడంతో కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాక కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తుడుస్తుంటే అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. ఒకవైపు ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని మొలికెత్తిన దానాన్ని కొంటామని రైతులు ఆందోళన చెందవద్దని చెబుతున్న క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని కేంద్రాలలో కొనడం లేదు అని అన్నారు. తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనేందుకు అధికారులు రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. జిల్లాలలో ఆశించిన మేర కొనుగోలు జరగడం లేదని ఆరోపించారు. చేతికొచ్చినపంట తడిసిపోవడం, మెలకలు రావడంతో ఆకాల వర్షాలకు అన్నదాత అగమాగమయ్యి కన్నీటి పర్యంతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసి పంటను నష్ట పోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, టౌన్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి. మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్. నరెందర్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సునీల్, రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, యుగంధర్ రెడ్డి,వినెయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపాలంటూ రాస్తారోకో

పెబ్బేరు : ఆలయ భూమిలో అక్రమ నిర్మాణాలు ఆపాలంటూ చెలిమిళ్ల వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు.పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్ల, కిష్టారెడ్డిపేట శివారులో ఉన్న వేణుగోపాల స్వామి గుడి భూమి అన్యాక్రాంతం అవుతోందని, ఆ భూమిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు దేవుడి భూమిని కాపాడాలంటూ కొల్లాపూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఇది వరకే ఈ స్థలంపై హైకోర్టు స్టే ఇచ్చినా కొందరు నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. దేవాలయ భూమి దేవాలయానికే ఉండాలన్నారు. ఆ భూమిని నిరు పేదలకు కేటాయించాలి తప్ప సెంటు భూమి కూడా ఇతరులకు, రియల్ వ్యాపారులకు అప్పగించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూమిని రక్షించేందుకు ఎంత దూరమైనా వెళ్తామని చెప్పారు. దాదాపు అరగంట పాటు ధర్నా చేయడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో చెలిమిల్ల గ్రామస్తులు ధర్నా విరమించారు.రాస్తారోకోలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
మంగళవారం 2 మే 2023

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్



కందనూలు : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. అత్యధికంగా ధరణి ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి కలెక్టర్ లాగిన్ లో ఉన్నవి అక్కడే ఆన్లైన్ ద్వారా పరిష్కరించారు. మరికొన్ని ఆర్డీఓ, తహశీల్దార్ల లాగిన్ ఉన్న వాటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశిస్తూ మండలాలకు పంపించారు. ధరణి కాకుండా ఇతర సమస్యల పై వచ్చిన 13 ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపుతూ త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 08 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ శ్రీ కె మనోహర్ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

పిడుగుపాటుకు ఆవు మృత్యువాత

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన లోడిగ తిరుపతి కి చెందిన పాడి ఆవు ఆదివారం అర్ధరాత్రి గుడిసెలో వర్షానికి పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రోజు మాదిరిగానే వ్యవసాయ పొలంలో ఆదివారం సాయంత్రం పాడి అవును కట్టేసి ఇంటికి వచ్చారు. అర్ధరాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. సోమవారం ఉదయం వ్యవసాయ పొలానికి వెళ్లిన తిరుపతికి పిడుగుపాటు పిడుగుపాటు గురై విగత జీవిగా మారిన ఆవును చూసి రైతు తిరుపతి విలపించారు. ప్రభుత్వ పరంగా మృతి చెందిన అందించి ఆదుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తెలకపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి అన్నారు స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని గౌ రెడ్డి పల్లి గ్రామానికి చేరుకున్న వారు డంపింగ్ యార్డ్ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె భాస్కర్, ఎంపీ ఓ కస్తూరి వెంకట్ ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు

బీఎస్పీ పార్టీలో చేరిక

తాడూరు : బీఎస్పీ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు సోమవారం హైదరాబాద్ లో బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సమక్షంలో తాడూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు జాజాల దేవదాస్ పార్టీలో జాయిన్ అయ్యారు. జాజాల దేవదాస్ కు డా.ఆర్ఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ పాల్గొన్నారు

మద్దిమడుగు అంజన్న సన్నిధిలో జడ్జీలు

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి సన్నిధిలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ జడ్జిలు సుజాత, స్వరూపలు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ సిబ్బంది సాంప్రదాయం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు .ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి శాలువతో సత్కరించి, వారికి స్వామివారి తీర్థ ప్రసా దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు అంజి రెడ్డి, జిల్లా కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గుర్రాల పంపిణీ పై అవగాహన సదస్సు

తాడూర్ : తాడూరు గ్రామ కర్షక భవనంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలోని లబ్ధిదారులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగామోహన్ వెటర్నరీ అసిస్టెంట్ రాజేష్ పంచాయతీ సెక్రెటరీ సంఘ పెద్దలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ పట్ల హర్షం

తాడూర్ : కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ పట్ల హర్షం వైద్య శాఖ ఉ ద్యోగులు ప్రక టిం చారు. 20 సంవత్సరాలనుండి వైద్య ఆరోగ్య శాఖ లో కాంట్రాక్టు ఉద్యోగులు గా విధులు నిర్వహిస్తు క్రమబద్ధీకరణ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం లో అన్న మాట ప్రకారం నిన్న కొత్త సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ మొదటి ఫైల్ పై తోలి సంతకం చేయటం పట్ల నాగర్ కర్నూలు జిల్లా కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్ర శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రి కేసీఆర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారికీ కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు %ూచీవీ% పారిజాత రమాదేవి వినోద్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు డిఎన్ఆర్ ఆర్థిక సాయం..

ఊరుకొండ : ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జమ్ముల చంద్రమ్మ(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, పేదల పెన్నిధి, ద్యాప నిఖిల్ రెడ్డికి తెలియజేశారు. తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి నిఖిలన్న యువసేన పేరిట 5వేలు తక్షణ ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సల్వాది నాగార్జున మృతి చెందాడు. బాధిత కుటుంబానికి 5వేలు, మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన బోడ రాములు ఆరోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబానికి నిఖిలన్న యువసేన పేరిట 5వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య రుక్మారెడ్డి, అలివేల, ఇదమయ్య శ్రీపతి, సత్తయ్య, రామచంద్రయ్య, అనిల్, పవన్, జమ్ముల యాదయ్య, లక్ష్మయ్య, జంగయ్య, ఆంజనేయులు, అంజయ్య తదితరులు ఉన్నారు.

తహసిల్దార్‌కు వినతి

పెద్దకొత్తపల్లి :మండల కేంద్రాల్లోని బస్టాండ్ దగ్గర వివో ల సమస్యలు పరిష్కరించాలంటూ గత15వ రోజులుగా నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులకు మండల వివో ఏలు వినతి పత్రం అందజేయడం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండు వెంకటయ్య , వెంకటయ్య ,సాయి ప్రకాష్, గోపాల్ ,జగన్ ,రాజు ,వెంకటస్వామి, ఆశన్న రమేషు, నవనీత, రజిని, పార్వతమ్మ, సురేఖ, హరిఫా, శివలీల, సువర్ణ ,మిత్ర తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండల ప్రతిలోని మరికల్ ,వెన్నచర్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ , సర్పంచులుపుట్టా కృష్ణవేణి ,దేవరపాగ రాధా బాలస్వామి , గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య , ఎంపీటీసీ రవికుమార్ , ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి ,సీఈఓ కృష్ణ , సింగిల్ విండో డైరెక్టర్లు కృష్ణ శర్మ దండు చంద్రయ్య, హసీనా బేగం,వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని శ్రీపురం పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీపురం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. మహతి, పర్యవేక్షణ అధికారి కేశవులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - తెలకపల్లి

కురుమ యాదవులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్లో రెండో విడత పంపిణీ కోసం గొర్రెల కాపరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జెడ్పిటిసి సుమిత్ర, ఎంపీడీవో భాస్కర్, ఎంపీ ఓ కస్తూరి వెంకట్, మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజు యాదవ్, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ - తాడూర్

తెలంగాణ భరోసా సభను జయప్రదం చేద్దామని బిఎస్పీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. తాడూర్ మండల కేంద్రంలో తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్స్ బిఎస్పీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ విడుదల చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మే 7వ తేదీన హైదరాబాద్ లో తెలంగాణ భరోసా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు దేవదాస్ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీరాజ్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ మండల నాయకులు కళ్యాణ్ శ్రీరాములు అంజీ, బంగారయ్య భరత్ మల్లేష్ భాస్కర్ రామకృష్ణ రమేష్ లు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన మేడే సంబురాలు



తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సంబురాలు చేశారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అరుణ పతాకం రెపరెపలాడాయి. మండల కేంద్రంలో సీఐటీయూ, మరియు తెలంగాణ రైతు సంఘం, సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు చంద్రకళ , రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ , సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ ,సింగిల్ విండో వైస్ చైర్మెన్ యాదయ్య, సీఐటీయూ నాయకులు చంద్రకళ, తుమ్మ మహేష్, విజయ గౌడు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, బీ ఎస్ పి మండల అధ్యక్షుడు శివ, సిపిఐ మండల సమితి కార్యదర్శి వేనేపల్లి రవీందర్ , బుచ్చయ్య, విష్ణు, బుగ్గ స్వామి, రాములు శంకర్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

బిజినేపల్లి :మండలంలోని బస్టాండ్ సెంటర్లో సీపీఐ(ఎం) జెండాను సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పర్వతాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం జెండాను ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. కార్మిక వర్గ పోరాట స్ఫూర్తితో దేశంలో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా కార్మిక వర్గం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూర్యపాక హనుమంతు , శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్ ,మండల అధ్యక్షులు రాములు ,మండల కార్యదర్శి స్వామి ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ ,సివిల్ సప్లై హమాలి సంఘం నాయకులు శంకరయ్య, సాయిలు, నరేందర్ స్థానిక సీపీఐ(ఎం) నాయకులు మల్లేష్ ,వెంకటేష్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మేడేను పురస్కరించుకొని ఆదివారం నాడు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, కౌన్సిలర్లు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్మికులతో కలిసి జెండావిష్కరణ గావించి , కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని వారికి మే డే శుభాకాంక్షలు తెలియ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.బలరాం నాయక్, మార్కెట్ చైర్ పర్సన్ అరుణ , కౌన్సిలర్లు అంతటి శివ, శ్రీను,గౌరీ శంకర్ , గడ్డం రమేష్ , ఖాజాబి , ఖుతుబుద్దిన్ తెరాస నాయకులు మొయిజ్ , బెల్లి బాలరాజు, సీపీఐ(ఎం)జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ మల్లేష్ పాల్గొన్నారు.

అచ్చంపేట : కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని సిఐటియు జిల్లా నాయకులు దేశానాయక్, మల్లేష్ అన్నారు. సోమవారం అచ్చంపేట లో ఏడు చోట్ల సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, వ్యవసాయ మార్కెట్ అమాలి సంఘం అధ్యక్షులు మల్లయ్య, పెయింటర్ అసోసియేషన్ సంఘం నుంచి పాండు, సాయి, మున్సిపల్ కార్మిక సంఘం నుండి వినోద, కృష్ణమ్మ ,సాయిలు, రవి ,ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ఎస్. వెంకటయ్య ,పర్వతాలు, ప్రవేటు ఆర్టీసీ డ్రైవర్ల సంఘం యూనియన్ నుంచి శ్రీహరి, భాష, తిరుపతయ్య, డివైఎఫ్ఐ సైదులు, నాయకులు హరీష్ నాయక్ ,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మేడే సందర్భంగా కార్మికుల తో కలిసి సోమవారం కొత్త బస్టాండు దగ్గర సిఐటియు జెండాను జిల్లా నాయకుడు డి ఈశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ హనుమంతు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుర్మయ్య ,సిపిఎం పార్టీ నాయకులు హనుమంతు, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు,ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు శివలీల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, ఐకెపి వివో ఎలా సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, మురళి, చెన్నమ్మ పాల్గొన్నారు.

వంగూరు : కార్మిక కర్షక హక్కులను కాపాడుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండపల్లి బాలస్వామి ,శివరాములు ,మీసాల జంగయ్య ,రామస్వామి, సువర్ణ ,శకుంతల, సైదులు, దివ్యరూపిణి, రాధ, చిన్నమ్మ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రపంచవ్యాప్తంగా కార్మికుల రక్తతర్పణంతో తడిసిన ఎర్రజెండానే పోరాటాలకు స్ఫూర్తిగా మారిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు మే డే సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టౌన్ హమాలి మార్కెట్ హమాలి భవన నిర్మాణ కార్మిక సంఘం ట్రాన్స్ పోర్టు అడ్డా దగ్గర అదేవిధంగా బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఎగుర వేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు కాల రాస్తున్నాయని . వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కు లను చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులకున్న 29 చట్టాలను ,4 లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి కార్మిక వర్గానికి ఎటువంటి హక్కులు లేకుండా చేస్తుందన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత ,భాను ,నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాముడు, మేస్త్రి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ ,మండల అధ్యక్షులు గట్టు శీను, పాండు, వెంకటయ్య, శ్రీనివాసులు, సత్యం, హమాలి సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, నరసింహ, ధర్మయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య ,వెంకటయ్య,నాయకులు ఏ యాదయ్య రవాణా రంగం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి సంఘం జిల్లా నాయకుడు విష్ణుమూర్తి పాండు చారి భూదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న మే డే సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల శంకర్ బాలయ్య రజిత రాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

బల్మూరు :మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జెండా ను సిపిఎం పార్టీ సీనియర్ బాలీశ్వరయ్య ,సిఐటియు కార్మిక సంఘం జెండాను సిఐటియు మండల కార్యదర్శి లాల్ మహమ్మద్ మే డే సందర్భంగా ఆవిష్కరించారు.మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆర్ లక్ష్మణ్ కార్మికులను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు.కార్య క్రమంలో సీపీఐ(ఎం)నాయకులు ఆంజనేయులు, బాబర్, భారీమామ్, మాసయ్య రజియా బేగం, అరుణ, హమాలీ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య బాలయ్య గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు నిరంజన్, కొండయ్య, శంకర్ ముస్తఫా బొందయ్య తదితరులు పాల్గొన్నారు.కొండనాగుల గ్రామంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మహేందర్ కార్మిక సంఘం నాయకులు భాస్కర్ గ్రామపంచాయతీ కార్మిక నాయకులు పర్వతాలు సత్యనారాయణ భవన నిర్మాణ కార్మికులు మాసయ్య బాలయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

తెలకపల్లి : మే డే స్ఫూర్తితో వీఓఎ ల హక్కులు కాపాడుకుంటామని విఓఎ ల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని విఓఎ ల సమ్మె శిబిరం ముందు సీఐటీయూ జెండాను ఎగురావేశారు. ఈ కార్యక్రమంలో వీఓఎ ల మండల కార్యదర్శి సుధా, గిరిజ, నీలమ్మ ఉమా, శివ, నాగేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

కందనూలు :మే డే 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర జెండాను ఆవిష్కరించడం జరిగింది, జెండా ఆవిష్కరించిన హెచ్ ఆనంద్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కార్మికుల జెండా ఎగురవేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద జి మాట్లాడుతూ, 7 మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అమెరికా దేశంలోని చికాకో నగరంలో 1886 మే 1న జరిగిన కార్మికుల పోరాటంలో వెట్టి చాకిరి విముక్తి కోసం పని గంటల భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, నాగర్ కర్నూల్ సిపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సిపిఐ సీనియర్ నాయకులు శేషపాని గారు సిపిఐ నాయకులు శివయ్యకర్రెన్న,, చెన్నయ్య, నాగర్ కర్నూల్ సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి లు, కపిలవాయి గోపి చారి, కొత్త రామస్వామి, నాగన్న తదితరులు పాల్గొన్నారు,

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో మరియు గంట్రావుపల్లి.గ్రామంలో మేడే సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం జెండాలు ఎగరవేసి సోమవారం మేడే పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిదశరథం ,సిఐటియు జిల్లా నాయకులు పెబ్బేటి శంకర్, సిఐటియు మండల కన్వీనర్ బాలస్వామి, జిపి మండల కార్యదర్శి చంద్రయ్య,వీఏఓ సంఘం అధ్యక్షుడు, గుంటి సాయిప్రకాష్ , వివో ఎలమండల అధ్యక్షుడు గుండు వెంకటయ్య, కార్యదర్శి సావిత్రి, ప్రజా నాట్య మండలి మండల అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ ,వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షులు బంగారయ్య, చిన్నమ్మ, మదిలేటి, రవి ,రాముడు ,మల్లయ్య , ఎల్లమ్మ, జ్యోతి ,పార్వతమ్మ ,సువర్ణ ,తిరుపతమ్మ ,నాజియా ,మహేశ్వరి,జగన్ ,కురుమయ్య ,గోపాల్, రాజు ,కాశన్న ,హమాలీ సంఘం నాయకులు, గంట్రావుపల్లి గ్రామ కరోబార్ శ్రీనివాస్ చారి, ఎల్లోజూ అరవింద్ చారి, గుంటి శేఖర్ బోల్గం సాయిరాం, గురుమూర్తి, గ్రామ పరిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, గ్రామంలోని చేతివృత్తులకు సంబంధించిన కార్మికులు, కర్షకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు సోమవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. సీపీఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులను మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఘనంగా సన్మానించారు. విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అంజనేయులు సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి స్థానిక ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

> 1886 సంవత్సరంలో చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం పోరాటం చేస్తే... అక్కడున్న నిరంకుశ ప్రభుత్వం కార్మిక వర్గంపై తుపాకీ తూటాలతో చంపారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది కార్మికులు ఆ పోరాటంలో చనిపోయినారు. వారి నెత్తుటిలో తడిసిన ఎర్రజెండాలను ప్రపంచవ్యాప్తంగా పోరాట దినంగా ప్రతి ఏడాది మే 1న జరుపుకుంటున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8. పని గంటల దినాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 8. గంటల పని దినాలను రద్దుచేసి ,12 గంటల పని దినాలను చేయమని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని, కార్మికులకున్న 29 చట్టాలను ,4 లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి కార్మిక వర్గానికి ఎటువంటి హక్కులు లేకుండా చేస్తుందన్నారు.

గండీడ్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గండీడ్ మండల కేంద్రంలోని,సల్కర్ పేట్, కొండెడిపల్లి,బల్సూర్ గొండ,వెన్న చెడ్ ఆయా గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గుండాల నరసింహులు ,మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి పకీరయ్య, సిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచులు జితేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసిలు బాలయ్య వెంకటేశం, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బోరు కృష్ణయ్య మాజీ ఎంపిటిసి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ జెండా ఆవిష్కరించి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పి రవి, నాగేష్, డి శివయ్య, రాజేష్ లక్ష్మయ్య ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వివిధ శాఖల కార్మిక నాయకులు, కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మేడే దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఊరుకొండ విద్యుత్ సెక్షన్ ఆవరణలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంఠం రాములు జెండా ఆవిష్కరించి మేడే నినాదాలు చేశారు. ఊరుకొండ బస్టాండ్ ఆవరణలో భవన కార్మిక సంఘం నాయకులు నరేష్, రమేష్, శ్రీశైలం, జంగయ్య, రమేష్ లు జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతయ్య, నాయకులు నర్సిరెడ్డి, లక్ష్మణ్, ఆరిఫ్, రాజు, పురుషోత్తం, రాఘవేందర్ గౌడ్, రామస్వామి, రాజశేఖర్, పాండు, జహీర్, సదానందం, శ్రీను, యాదయ్య, రాజు, భవన సంఘం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, వివిధ శాఖల కార్మికులు, కర్షకులు, పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికుల సంఘం యూనియన్ అధ్యక్షులు విజయ్ మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల హక్కులు తదితర అంశాలపై మాట్లాడారు. హక్కులు పొందేందుకు యూనియన్లు ఎల్లవేళలా ముందు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రిక్ యూనియన్ నాయకులు ఉన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలో సీపీఐ(ఎం) ,సిఐటియు ల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా అల్లూరి సీతారామరాజు చౌరస్తా నుండి కొల్లాపూర్ పురవీధుల లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి సలీం బాల పీర్ ముంతాజ్ అలీ బసవలింగం జల్లా పురం సురేందర్ రామకృష్ణ కార్తిక్ నీరజ, లక్ష్మీ ,చంద్రకళ బాలయ్య, సత్యం, లక్ష్మణ్, వెంకటస్వామి, బాలకృష్ణ ,శ్రీను, కురుమయ్య, సమీవుల తదితరులు పాల్గొన్నారు

కందనూలు : చట్టం దృష్టిలో అందరు సమానులే అని కార్మికులు 8 గంటల పని సమాన పనికి సమాన వేతనం పొందటానికి స్త్రీ పురుష భేదభవం లేదన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులకు లీగల్ సర్వీసెస్ అథారిటి అద్వార్యలో "న్యాయ విజ్ఞాన సదస్సు" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కార్మికులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో శ్యాం సుందర్, మధుసూదన్ రావు ,%ూఎూ% తిరుపతయ్య, మాధవ లక్ష్మణ్ , శ్రీరాం ఆర్య , డిపో మేనేజర్ ధరం సింగ్ , కోర్టు సిబ్బంది కేశవరెడ్డి న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



జిపిఎస్, ఓపిఎస్‌లను రెగ్యులరైజేషన్ చేయాలి

నవతెలంగాణ-తెలకపల్లి

గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న జే పి ఎస్,ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీపిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. మండల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ ,టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోడేరు : పంచాయతీ కార్యద ర్శులను క్రమబద్ధీకరించాలని మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె కార్యక్రమం నిర్వహించారు. మా గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు మాకు కావాలని వారు తీర్మానించారు. పంచాయతీ కార్యదర్శులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వాలీబాల్ క్రీడా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న క్రీడ మైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా యువజనులు మరియు తేడా శాఖావారి ఆధ్వర్యంలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొట్టే స్వామి ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్ జెడ్పిటిసి శ్రీశైలం యాదవ్ లు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సర్పంచ్ వడ్డే స్వామి మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని అందరూ వినియోగించుకొని పాటలో రాణించాలన్నారు. జెడ్పిటిసి శ్రీశైలం మాట్లాడుతూ వైఎస్ఆర్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులందరూ పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని రోజు క్రీడలు ఆడుట వలన మానసిక ఉల్లాసం శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని శిబిరానికి ఉదయం సాయంత్రం సమయంలో క్రీడాకారులు పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు రోజు శిక్షణ శిబిరంలో పాల్గొనే క్రీడాకారులు అందరికీ ఒక గుడ్డు ప్రతిరోజు ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ క్లబ్ పెద్దముదునూరు ఉపాధ్యక్షులు రమేష్ తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామరమేష్ తదితరులు పాల్గొన్నారు కోచ్ మల్లేష్ తెలిపారు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ విద్యుత్ బకాయిలు 4 లక్షలు

- వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ అధికారులు.

నవ తెలంగాణ -అచ్చంపేట

సాధారణ ప్రజలు ఒక నెల కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్ అధికారులు వెంబడించి.. ఇబ్బందులు పెట్టి కరెంట్ కనెక్షన్ తొలగిస్తున్నారు. మొండి బకాయిలు ఉన్న వినియోగదారులకు నోటీసులు ఇస్తున్నారు. అప్పటికి స్పందించకపోతే .విద్యుత్ వినియోగదారుల యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు సంబంధించి విద్యుత్ బకాయలు 4.50 లక్షలు ఉన్నట్లు విద్యుత్తు అధికారులు చెబుతున్నారు. కానీ ఇంతవరకు ఒక నోటీసు గానీ ఇవ్వలేదు. కనెక్షన్



తొలగించలేదు. సమాజంలో పలువురికి ఆదర్శంగా ఉండవలసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్నారు. దీనిపైన చర్యలు తీసుకోవాల్సిన విద్యుత్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఎంతవరకు కరెక్టఈ. విషయం పైన జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే బకాయిలు వసూలు చేయాలి, విద్యుత్ వినియోగదారుల చట్టం పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అచ్చంపేట ప్రజలు కోరుతున్నారు.

ప్రతినెల కరెంట్ బిల్లు ఇస్తున్నాం. నిరంజన్ విద్యుత్ ఏఈ అచ్చంపేట.

సాధారణ ప్రజలకు ఏ విధంగా ప్రతినెల కరెంట్ బిల్లు ఇస్తున్నాము. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు ప్రతినెల కరెంట్ బిల్లు ఇస్తున్నాం. ఇదే నోటీసుగా మేము పరిగణిస్తాం. బిల్లులు చెల్లించాలని అడుగుతున్నాం . సంబంధించిన వారు స్పందించడం లేదు. విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం .వారి నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకుంటాం.

గౌరెడ్డిపల్లి లో ఘనంగా బొడ్రాయి పండుగ.

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో బొడ్రాయి పండుగ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి మూడు రోజుల పాటు నిర్వహించే ఈ మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం సామూహిక యజ్ఞలు చేశారు ఈసందర్భంగా వేదపండితులు శ్రీకాంత్ శర్మ జగన్ మోహన్ శర్మ లు వేదమంత్రాల మధ్య నిర్వహించారు ఈ సామూహిక యజ్ఞలు లో గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వెంకట్ రెడ్డి గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.అనంతరం బొడ్రాయి కి గ్రామ ప్రజలంతా అభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ అచ్యుతారెడ్డి డిప్యూటీ సర్పంచ్ మంజుల మల్లయ్య వార్డు సభ్యులు కొమ్ముల కృష్ణయ్య రాధాకృష్ణ ఎస్.కర్ణాకర్ కేశవులు లక్ష్మి జయమ్మ ,బక్కమ్మ , చిన్నమ్మ మాజీ సర్పంచ్ సూర్య బాలగౌడ్ మాజీ ఎంపిటిసి రామకృష్ణ గ్రామ పెద్దలు సందరాజు శేఖర్ సూర్యశంకర్ గౌడ్. శశికుమార్. రెడ్డి. పర్వతాలు . బుచ్చిరెడ్డి.సుకుమార్ రెడ్డి. భగత్ సింగ్ యూత్ సభ్యులు శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దేశిఇటిక్యాల లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేశి ఇటిక్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా వచ్చేసి జెట్టి ధర్మరాజ్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేశారు. తర్వాత సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్నతనం నుండే ఎన్నో కష్ట దుఖాలను బాధలను ఎదిరించి పోరాడి బాల్యం నుండి కూడా ఎన్నో చేదు అనుభవాలు అనుభవించి ఆయన చదువుకునే సమయంలో కులం కోడెనాగుల పడక విప్పి బుసలు కొడుతున్న సమయంలో అయినా ఆ కులంలో బాధ భరించి ఈరోజు ఈ స్థాయికి ఎదిగిందంటే భారతదేశ చరిత్రలో ప్రపంచ దేశాలలో మొదటి మేధావిగా గుర్తించబడింటే ఆయన పడిన శ్రమనే తప్ప ఈరోజు ఆయన పుణ్యానే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారంటే ఆయన పుణ్యమే అని ధర్మరాజు ప్రసంగించారు. నాగర్కర్నూల్ ప్రాంతంలో మరియు గొప్ప నాయకుడు పుట్టపాగ మహేంద్రనాథ్ ఆయన ఎన్నో శాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అచ్యుతారెడ్డి అమృతమ్మ, సభ అధ్యక్షులు శంకర్, విగ్రహ దాత సతీష్ రెడ్డి, దళిత సమాఖ్య అధ్యక్షులు ఏదిరేపల్లి కాశన్న,సీఐటీయూ నాయకులుశ్రీనివాసులు, గూట విజయ్ మాట్లాడారు. ఈకార్యక్రమం లో అన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు,అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులునాగరాజు, ఎల్లయ్య, పరమేష్, బాలస్వామి, శ్రీను, అబ్బి, నాయకలు హరికృష్ణ,కళాకారుల బృందం ఉదయ్, రాంచందర్ బృందం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
మంగళవారం 2 మే 2023

పంచాయత్ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

– జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి



ఊట్కూర్: గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో పంచా యతీ కార్య దర్శుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన శాంతియుత నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : మే 10వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు బార్డర్ పోలీస్ స్టేషన్ల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో కృష్ణ బోర్డర్ చెక్పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా మూడు చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నారాయణపేట మండలంలోని జిలాల్ పూర్, 2. దామరగిద్ద మండల పరిధిలోని కానుకూర్తి, 3. ఉట్కూరు మండలంలోని సమస్తాపూర్ వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బార్డర్ పోలీస్ అధికారులు చెక్పోస్టుల దగ్గర అప్రమత్తంగా ఉండాలని సీఐ,ఎస్ఐలు విధిగా చెక్ పోస్టులను తనిఖీ చేస్తూ ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం డబ్బు విలువైన వస్తువులు బంగారు వెండి చీరలు మొదలగు నవి కర్ణాటక రాష్ట్రమునకు రవాణా జరుగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బి రామ్ లాల్, సిఐలు రవిబాబు, సీతయ్య, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐ లు శ్రీనివాసరావు, విజయకుమార్, రమేష్ ,నరేందర్ ,సిసి అక్రమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి : కలెక్టర్





ధరూర్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 40 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించగా అందులో ఆసరా పింఛన్కు సంబంధించి 2 , భూ సమస్యలపై 38 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , ఆర్డీఓ రాములు , ఏ ఓ యాదగిరి , సూపరింటెండెంట్ మదన్ మోహన్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంబలి ఆరోగ్యానికి మంచిది

వేసవిలో అంబలి తాగితే ఆరోగ్యానికి మంచిదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. పాత బస్టాండ్ లో 1983 -84 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్నికలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలెక్టర్కు బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం గద్వాలకు వచ్చే ప్రజలకు అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థఅధ్యక్షులు కరుణకుమార్, ప్రధాన కార్యదర్శి శివ రతన్, కోశాధికారి రామకృష్ణలతో పాటు గడ్డం కృష్ణా రెడ్డి, నామల శ్రీకా ంత్, శ్రీనివాసులు,జనార్దన్గౌడ్,శ్రీవాణి, గోమతి, సుజాత,నాగరాణి పాల్గొన్నారు.

చెక్పోస్టు వద్ద అప్రమత్తంగా ఉండాలి

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు



ఊట్కూర్ : చెక్ పోస్టల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో త్వరలో శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎస్పీ. ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని సమిస్తపూర్ చెక్ పోస్ట్,ను నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దుల్లో వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. కర్ణాటక నుంచి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లాకు రాకుండా చూడాలని, కర్ణాటకలో ఎలక్షన్ సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బు, చీరలు తదితర రవాణా జరక్కుండా చూడాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది అవసరాలు భోజనం, నీరు సమయానికి ఏర్పాటు చేయాలని ఎస్ఐకు సూచించారు. అదనపు ఎస్పీ తో పాటు ఆర్ఐ కృష్ణయ్య, లోకల్ పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారందరికీ ఎన్ సి డి స్కానింగ్ చేయాలని సూచించారు. నిర్ధారిత రోగులకు చికిత్స సరైన విధంగా అందుతుందా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హబీబ్ ఎన్సిటి స్టాఫ్ నర్స్ రాజ్యశ్రీ పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ



ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో సోమవానం బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లు జీరో నుంచి 6 సంవత్సరాల పిల్లలకు బరువు , ఎత్తు తూకం చేసినట్లు అంగన్వాడీ టీచర్ ఇంద్ర తెలిపారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు రెండున్నర కేజీల బాలామృతం, అలాగే 8 గుడ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మిగతా 8 గుడ్లు ఈనెల 25వ తేదీకి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

పోరాటాలే అమరులకిచ్చే నిజమైన నివాళి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పేర్ నర్సింహా
- ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

ధరూర్ : ప్రతిఘటన పోరాటాలే మే డే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పేర్ నర్సింహా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సోమవారం మేడే సందర్భంగా గద్వాల పట్టణంలోని సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో పాల్గొని జెండాలు ఎగురవేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోని న్యూయార్క్ లో గల హే మార్కెట్ లో కార్మికులు పని గంటలు తగ్గించాలని, శ్రమ దోపిడీని అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని పోరాటంలోకి దిగగా నాటి పాశవిక ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరిపి కార్మికులను బలిగొన్నారని నాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా మేడే ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాధించుకున్న హక్కులు పని గంటల కోసం కార్మిక వర్గం చేసే ఐక్య పోరటాలే మేడే అమరులకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ల సంఘం అధ్యక్షుడు బీ.రాములు, వీఓఏల సంఘము అధ్యక్షుడు తిమ్మప్ప, హమాలీ సంఘం అధ్యక్షుడు నర్సింహా, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు గట్టన్న . ఉపాధ్యక్షుడు రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ డీ.వెంకటేష్ ఎలక్ట్రికల్ మురళి, రాము, నరేష్ , దాన ఫ్యాక్టరీ వెంకటేష్ , ఆంజనేయులు, హర్బస్ యూనియన్ గోపాల్ , విజయ్ , పవన్, వివిధ రంగాల కార్మికులు రాము ఆంజనేయులు , రాజేశ్ , శివ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడే వర్ధిల్లాలి..

జోగులాంబ గద్వాల జిల్లా సీపీఐ (ఎంఎల్)ప్రజా పంథా ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జమ్మిచేడు బస్టాండ్ సెంటర్ దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల ఆంజనేయులు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ భవన నిర్మాణ ఇతర రంగ కార్మికులు, నాయకులు రామకృష్ణ పరశురాముడు రాజు రమేష్ దవులు ప్రేమ రాజు శ్రీకాంత్ పరశురామ్ బిసన్న సుధాకర్ ఇమ్మానియేల్ కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి కృషి చేద్దాం

మే డే సందర్భంగా ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌక్లో బజారు లారీ, హమాలీ యూనియన్ అధ్వరంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణలో విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి.. పోరాడి సాధించిన మేడేను గౌరవిద్దాం .. దేశ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి , శ్యామ్ సితారా ములు తిమన్న , సీఐటీయూ, ముఖన్న రాముడు హమాలీలు, నర్సిములు, గోవిందు, గోవింద్, దేవదాస్.. రాజు, కృష్ణ.ప్రవీణ్.అంజి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే..

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో ఘనంగా కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హమాలీ సంఘం మండల అధ్యక్షుడు జంగిటి నరసింహులు జెండాను ఎగరవేశారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ పిజిసి గ్రామ మైనార్టీ మండల అధ్యక్షుడు హలీ, ఎం.జీ నర్సింలు, హమాలీలు రాజప్ప ,రాయపురం, నరసింహులు, రామకృష్ణ, మౌలాలీ, తిమ్మప్ప, బొంబాయి నర్సింలు, వెంకటేష్ గౌడ్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జెండావిష్కరణ

మల్దకల్ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ సంఘం నాయకులు , భవన నిర్మాణ తదితర కార్మిక, కర్షక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. గద్వాల్ జిల్లా కేంద్రలో కృష్ణవేణి చౌక్ లో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ను భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి రంగస్వామి ఇమ్మానియేలు రామకృష్ణ చంద్రాములు పరశురాముడు రాజు వెంకటొనిపల్లి రంగస్వామి సునీల్ చిన్న పరశురాముడు రమేష్ పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంతోపాటు మండలంలోని లింగనవాయి, క్యాతూరు, భీమవరం, ఊట్కూరు తదితర గ్రామాల్లో మేడేను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ జీకే.ఈదన్న, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు అల్లిఅక్బర్, టి.నరసింహ, రామచంద్రుడు, ఆంజనేయులు, మహేంద్ర, బీచుపల్లి, టి.రాము, బాలకృష్ణ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

అలంపూర్ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు.



ఏఐటీయూసీ జెండాను సీపీఐ తాలూకా కార్యదర్శి పెద్దబాబు ఎగరవేశారు.

కార్మికులు ఉద్యమించాలి..

నారాయణపేట టౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో, మునిసిపల్ పార్కు దగ్గర, బస్టాండ్ దగ్గర మేడే జెండాలను కార్మికులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బలరాం హాజరై మాట్లాడారు. మున్సిపల్ ఆవరణలో మునిసిపల్ యూనియన్ అధ్యక్షులు హనుమంతు జెండాను ఎగురవేశారు. పార్కు దగ్గర బొమ్మను పాడు బలరాం జెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో నాయకులు మహమ్మద్ నజీర్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కోశాధికారి సాయిలు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప, ఆర్పీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య ,అంగన్వాడి యూనియన్ నాయకురాలు లక్ష్మి, సురేఖ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి, పశు మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు సమరీన్, గ్రామపంచాయతీ జిల్లా నాయకులు నారాయణ, మున్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండల కేంద్రమైన ఊట్కూర్ లో మేడే వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, సామాజిక కార్యకర్త నారాయణ ,వివిధ గ్రామాల సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో ప్రపంచ కార్మి దినోత్సవం సందర్భంగా ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎదుట జెండా ఎగురవేసి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఐఎఫ్టియూ జిల్లా కోశాధికారి పీ. రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడిహక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా నాయకులు జి బాలయ్య, మండల నాయకులు ఎస్ బాలయ్య ,రఘు మూర్తి ,రాజన్న ,జెసీపీ వర్కర్స్ యూనియన్, జిల్లా నాయకులు అబ్దుల్లా, జేసీపీ వర్కర్స్ యూనియన్ మరికల్ ఏరియా అధ్యక్షులు చెన్నయ్య, రామ్మోహన్, భావన నిర్మాణ కార్మిక సంఘం, నాయకులు బల్ల వెంకటేష్ ,కుమ్మరి, నర్సింలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ : మేడేను పురస్కరించుకొని మండలంలోని పాతపల్లి గ్రామంలో ఐఎఫ్టీయూ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాతపల్లి సర్పంచ్ జీ. కృష్ణయ్య , గ్రామ కార్యదర్శి వై నర్సింలు , రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : మే డే స్ఫూర్తితో కార్మిక వర్గాలు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి అన్నారు. సోమవారం మే డే సందర్భంగా ఉండవెల్లి మండలాల్లోనూ టోల్ ప్లాజా దగ్గర చేపట్టిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మానవపాడు మండలంలోని హమాలీలు, ఆటోయూనియన్ నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలం పూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీలకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సువర్ణమ్మ దుస్తుల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా నాయకులు పరంజ్యోతి , మద్దిలేటి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు తిప్పన, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవదాసు , సీఐటీయూ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు. కార్మికులు హమాలీ, ఆటో, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు మద్దిలేటి , రఫీ , రవి , రాజా, కుమాలిక్ , భాష , రాజు, సీఐటీయూ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మద్దిలేటి ఉండవెల్లి మండలం లోని అన్ని గ్రామాల్లోని మే డే ఉత్సవ కార్యక్రమాల్లో పాల్పంచుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చెన్నయ్య, ఆనందు , హమాలీలు పాల్గొన్నారు.

















కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె





అలంపూర్ : అలంపూర్ మండలం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తూ సమ్మెను కొనసాగించారు. తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. మరణించిన జూనియర్ కార్యదర్శుల కుటుంబాలకు కారణ్య నియామకాలు చేపట్టాలని,అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. జీవో 317 వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పరస్పర బదిలీలు, భార్యాభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ భరత్ నాయుడు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ధనంజయ రెడ్డి, జిల్లా లీగల్ అడ్వైజర్ కృష్ణమూర్తి మండల అధ్యక్షులు అలంపూర్, ఉండవల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఊట్కూర్: తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయత్ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.సమ్మెకు సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పెద్ద జట్రం గ్రామ సర్పంచ్ కతలప్ప చిన్న పొర్ల సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' శిబిరం ప్రారంభం

ఊట్కూర్ : మండలంలోని ఓబ్లాపూర్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ అశోక్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క రూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, డాక్టర్ భవానీ, ఆరోగ్య కార్యకర్తలు సుజాత , మంజుల , పర్యవే క్షకులు నర్సిములు ,ఆశా వర్కర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.



తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి



మల్దకల్ : తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాలటౌన్ లోని వివిధ వార్డ్ లకు చెందిన సంబంధించిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కు లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీనివాసులు, నరహరి గౌడ్, మహేష్ కుమార్, నాగరాజు, శ్రీమాన్ నారాయణ, అరుణ, కోఆప్షన్ మెంబర్, పట్టణ అధ్యక్షులు గోవిందు, బిఆర్ఎస్ నాయకులు నాగులు యాదవ్, రామయ్య, సాయి శ్యాంరెడ్డి, రంజిత్, జనార్దన్ రెడ్డి, రిజ్వాన్, కురుమన్న, కమ్మరి రాము, ధర్మరాయుడు, వీరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ ఎస్ఐగా రమేష్

ఊట్కూర్ : ఎస్పీ కార్యాలయంలో వీఆర్ నుంచి బదిలీపై ఉట్కూర్ పోలీస్ స్టేషన్కు నూతన ఎస్ఐగా ఎం రమేష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాములు నారాయణ పేట జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నారాయణపేటఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ కె సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.